

షాద్‌నగర్ రూరల్: కిషన్‌నగర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



శంకర్‌పల్లి :గోపులారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

# మరింత అభివృద్ధి కోసం గెలిపించండి

- ఊరూరా బీఆర్ఎస్ ప్రచారం
- అంధకారం కావాలా.. అభివృద్ధి కావాలా
- ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్
- అభివృద్ధి చేశాను.. ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాద్‌నగర్‌రూరల్ : కిషన్‌నగర్ గ్రామంలో కదిలిన గులాబీదండు

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 30: కర్ణాటకలో కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓట్లు వేసినందుకు ఆ రాష్ట్రం అంధకారంగా మారిందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అంధకారం తప్పదని, అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి, కిషన్‌నగర్, చించోడ్, అయ్యవారిపల్లి, దేవునిపల్లి, మొండోనిరాయితండా, చౌలపల్లి, ఉప్పరిగడ్డ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏం అభివృద్ధి చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చెప్పాలన్నారు. కేవలం తొమ్మిదన్నర ఏండ్లలో కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన సంగతి అందరికీ తెలుసన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధిని సాధించాలంటే తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**పెద్దమనిషి నీకు పెన్షన్ వస్తుందా..**

గ్రామాల్లో వృద్ధులు కనిపిస్తే వారి వద్దకు వెళ్లి ఏం పెద్దయాన నీకు పెన్షన్ వస్తుందా అని ఆప్యాయంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పలకరించారు. ప్రతి నెలా పెన్షన్ వస్తుందని, తమకు ఆదెరువుగా సీఎం కేసీఆర్ నిలబడటం చాలా సంతోషంగా ఉందని, ఎవరు ఎన్ని చెప్పినా మేము మాత్రం కారుగుర్తుకు ఓటు వేస్తామని వృద్ధులు చెప్పుతుండటంతో నాయకులలో సంతోషం నెలకొంది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీష్వ కిష్టయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మౌనిక, శ్రీశైలంయాదవ్, బాలమణి, లక్ష్మి, రాఘవేందర్, సుగుణ, రుక్సానాబేగం, సుమిత, సాయిప్రసాద్, ఎంపీటీసీ శివరాజ్, మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాయికల్ వెంకట్ రెడ్డి, కట్ట వెంకటేశ్‌గౌడ్, బాలు, బక్కనయాదవ్, లింగం, రాఘవేందర్, నవాజ్, ఆశన్న పాల్గొన్నారు.

**అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి**

శంకర్‌పల్లి, అక్టోబర్ 30 : ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని పిల్లిగుండ్ల, గోపులారం, మహారాజ్‌పేట్, దొంతాన్‌పల్లి, మిర్జాగూడ, ఇంద్రారెడ్డి నగర్‌లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోటీపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులకు కరెంట్ కష్టాలు మళ్లీ మొదటికి వస్తాయని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త సైనికుని వలే పని చేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, చైర్‌పర్సన్ విజయలక్ష్మీ ప్రవీణ్‌కుమార్, జడ్పీటీసీ గోవిందమ్మ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు గోపాల్, వాసుదేవ్ కన్నా, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజూనాయక్, ఏఎంసీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ వెంకటేశ్, మండల ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రవీందర్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, పొడువు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, అశ్విని సుధాకర్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కాంత్‌రెడ్డి, అంజయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి**


షాద్‌నగర్‌టౌన్ : రాష్ట్ర ప్రజల క్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలువాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 27వ వార్డులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాలను వార్డులోని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందని గడప లేదన్నారు. షాద్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జూపల్లి కౌసల్య, కానుగు అంతయ్య, జీ.టీ శ్రీనివాస్, నాయకులు జూపల్లి శంకర్, యుగేందర్, సుధాకర్, యాదగిరి, నందకిశోర్, శేఖర్, నర్సింహులు, రాఘవేందర్ రెడ్డి, రమేశ్, దిలీప్, శరత్‌కృష్ణ, రాఘవేందర్, పిన్నమోని గోపాల్, భాస్కర్, అశోక్, సుమధీర్ పాల్గొన్నారు.

**ప్రజలంతా బీఆర్ఎస్ వైపే**

నందిగామ : రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామాల్లో సర్పంచ్ వెంకట్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు.

**బీఆర్ఎస్ జోరు ప్రచారం**

కొత్తూరు : మున్సిపాలిటీ, మండలంలో నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో 4,5,6,7 వార్డుల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కొత్తూరు మండలంలోని గూడూరులో సర్పంచ్ బ్యాగరి సత్తయ్య ఆధ్వర్యంలో, మల్లాపూర్ తండాలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాసులు, నాయకులు గుండు సురేశ్, లోబ్యానాయక్, పీర్యానాయక్, గోవింద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవినాయక్, శ్రవణ్, వెంకటేశ్, జోగు బాల్‌రాజు, లక్ష్మయ్య, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌టౌన్ : కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్లు,



నందిగామ: అంతిరెడ్డిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి



కొత్తూరు : గూడూరులో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ సత్తయ్య

## పీఆర్వో మల్లారెడ్డికి మహాత్మా జ్యోతిరావుపూలే అవార్డు




అవార్డు అందుకుంటున్న యాస మల్లారెడ్డి

షాబాద్, అక్టోబర్ 30: పీఆర్వో యాస మల్లారెడ్డిని మహాత్మాజ్యోతిరావుపూలే బహుజన సామాజిక సేవా జాతీయ అవార్డు వరించింది. విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా, తెలంగాణ ఉద్యమకారుడు, ఉపాధ్యాయుడిగా, పాత్రికేయ వృత్తిలో మూడు దశాబ్దాలుగా పనిచేసి ప్రస్తుతం మంత్రి మహేందర్‌రెడ్డి వద్ద ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లారెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ సంస్థ అవార్డును ప్రదానం చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 6వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో ప్రజాకవి జయరాజ్ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవార్డు తీసుకున్నారు. మల్లారెడ్డిని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అభినందించారు. అదే విధంగా షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, బషీరాబాద్ ఎంపీపీ కరుణాఅజయ్‌ప్రసాద్, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, మంద రవీందర్‌రెడ్డి, షాబాద్ మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు సుదర్శన్ అభినందించారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



కేశంపేట, అక్టోబర్ 30 : కాకునూరు గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన 35 మంది యువకులు సోమవారం కొత్తపేట పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జంగారెడ్డి, శ్రీనివాస్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఊరేగింపు

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 30: షాద్‌నగర్ పట్టణంలో శ్రీకృష్ణ కాలచక్రం అయుతచండీ మహాయాగాన్ని ప్రారంభించిన శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానందస్వామీజీ ఊరేగింపును భక్తులు సోమవారం సాయంత్రం పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ దేవాలయం నుంచి యాగశాల వరకు వైభవంగా నిర్వహించారు. విశ్వకల్యాణం కోసం, ప్రజల క్షేమం కోసం ఈ విశ్వశాంతి మహాయాగాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా స్వామీజీ ఊరేగింపును నిర్వహించినట్లు భక్తులు తెలిపారు. ఊరేగింపులో భాగంగా సీతారాముల వేషధారణలో కళాకారులు ఆకట్టుకున్నారు. మహాయాగం వద్ద ఉదయం రుద్రహోమం, సహస్ర జ్యోతిర్లింగార్చన, విశేష పంచామృతాలతో దశ సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలతో షాద్‌నగర్ పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 30 : మండల పరిధిలో ఆలూరు పీఏసీఎస్ డైరెక్టర్ కుమ్మరి విఠల్ దశదిన కార్యక్రమం చన్‌వెళ్లి గ్రామంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే యాదయ్య హాజరై విఠల్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, గ్రామస్తుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లను తొలగించాలని వినతి

కేశంపేట అక్టోబర్ 30 : మండలంలోని కాకునూరు పరిధిలోని బాయన్నగడ్డ తండా ఓటరు లిస్టులో ఉన్న బోగస్ ఓట్లను తొలగించాలని గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ ఆజం అలీకి వినతి పత్రం అందజేశారు. తండాలో నివాసం లేని కొందరు వ్యక్తుల పేర్లను ఓటరు లిస్టులో ఎక్కించారని, అధికారులతో విచారణ నిర్వహించి బోగస్ ఓట్లను తొలగించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో హనుమంత్‌రెడ్డి, భీమయ్య, శ్రీను, శ్రీశైలం పాల్గొన్నారు.